REG·No·M2185 REG·No·N 4

The First Telgu Bi weekly in Andra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కన్

103157 GOLAKONDA PATRIKA HDERABAD Dn

సంపుటము ౨-౫ } ప్రమోదూతనామ **సంవత్సర** మార్గశిర్ష బ॥ ౧ శనివారము **6—12—30** { సంచిక ౫౮

(BREAK PILLS)

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవనవంతులుగా జేయును

పలుచబడిన వీర్యమును గట్టిపరచును ఎక్కువసేపు బలమును కలుగజేసి సంసారసౌఖ్యమునకు అత్యాశ మిమ్ము, శరీరమునకు తేజస్సు కలుగజేయును. ఎటువంటి సుఖసంబంధమైన జాడ్యములైనను జేరజాలవు 1 గంటలో ... ... అమితమైన ఆనందమును కలుగజేసి స్త్రీపురుషులను సంతోషింపజేయు వైరాగి చిటుక. రసవిమ గంధకాదులు కలియవు. గాఢాంధ్రమైనను సంతోషము కలుగును. 20 మాత్రల సీసా రు. 2-0-0, 60 మాత్రలు సీసా రు. 5-0-0

నగలకు జర్మనీ టూల్సు ఒ 30 పెట్టె రూ. 2-9-0 పోస్టేజి వేరు ఆర్యవైశ్యాశ్రమం, చికాకోల్ సిటీ, (గంజాంజిల్లా)

స్వరాజ్యమిచ్చుగా! **సిల్కువంటి మేజిలీను తాను** కాలుచా!!

45 అంగుళముల వెడల్పు 12 గజములగల 6 కమీజులకు సరిపడును రూ 7-8-0 లు దొరలు మిక్కిలి ప్రీతిగా వాడుచున్నారు. అన్నికాలములలోను వాడతగినది కష్టపు ఆఫారములు పనితనమైనవి 15 అంగుళముల పొడకొలతగల 6 కమీజుల పెట్టె రు 9-0-0 అక్కరలేనిచో ఖరీదు వాపసు చేతుము శ్రీకాకుళం ముజరీలుకు చేరువవడసినది 7 గజంల 2 చీరెలు రూ 7-8 Gupta & co Chicacole City

బంగారు హనుమాను మంత్రకవచము

భూమండలమున నెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మా కవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచే నెవరికోరికలు కొనసాగవు సందేహమున్న వారికి యీ సమయము దాటిపోయిన వెనుక విచారించుట వింతగాదు బ్రహ్మరాక్షసులు, శాకినీ, ఢాకినీ, బాలారిష్టములు ఈకవచము ధరించిన పారిపోవును గొడ్డువాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు ఉద్యోగమును, విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చునని యటకు సందేహింప నవసరములేదు కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును వేలకొలది యోగ్యతా పత్రములు మావద్ద కలవు మానవులలో యెట్టిశక్తి నైనను గలదని పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుడు విశ్వామిత్రుని మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపబడెను విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే, ఈసమయము మించిపోయినచో దొరకుట అసాధ్యము

రాబోవు సంగతులు ప్రశ్నలకు రూ 1 జవాబు చూడు మేలుబంగారు హనుమాను కవచము ఖరీదు రూ 5-0-0 వెండిది 3-0-0

సిద్ధిరామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలు ఖరీదు 8-0-0 డిటో రాగిది 2-8-0

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్ద చికాకోల్ సిటీ (గంజాంజిల్లా)

కలరా కలరా

పల్లెపట్నముల కలరా వ్యాపించినది కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు

పద్మశ్రీ ... మహ్మద్ రహీంఖాన్ సాహెబ్ మాకిట్లు వ్రాయుచున్నారు —

అబ్దుల్ కరీం సాహెబ్ ... ఖురేషీ ... సాహెబ్ గారికి అకస్మాత్తుగా కలరా సోకెను వీరు ప్రాణములపై ఆశ వదలుకొనిరి కాని కరీమతుల్లా సాహెబ్ ... జిందాతిలస్మాత్ ఔషధమును క్రమముగ వుపయోగించిరి అందుచే వారు ఆరోగ్యమును బొందిరి

దీనిబట్టి మేము విన్నవించుకొనేమన అంటువ్యాధులకు కలరా ప్లేగు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క మంచి చుక్కలు ... ... ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపుచున్నాము టెలిఫోన్ ...

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచిగూడ, హైదరాబాదు (దక్కన్)

స్థాపితము 1923

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము శాఖలు కాకినాడ హైదరాబాదు దక్కన్

కరెంటు ఎక్కౌంట్ రూ 100 అంతకుపై మొత్తములతోను తెరువవచ్చును జనవరినుండి జూన్ వరకు సంవత్సరమునకు రూ 2½%, జూలైనుండి డిసెంబరు వరకు సంవత్సరమునకు 2% చొప్పునను, నెలసరికనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వబడును హాఫీఎక్కౌంటువిధాది జూలైనుండి డిసెంబరుతో అంత్యమగు ఆరు నెలలకు ఇవ్వబడదు ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దారు ఖాతా తెరువవచ్చును.

సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్ రూ 5తో తెరువవచ్చును కల్దారు ఎక్కౌంట్లపై నూటికి సం॥ నకు 4½, హాలీ ఎక్కౌంట్లపై నూటికి సం॥నకు రూ 4 చొప్పునను, ప్రతినెలయొక్క తేదీ మొదలు మాసాంతములోగా, రూ 3000 లకు మించని నిలువయుండు కనీసపు మొత్తములపై వడ్డీ ఇవ్వబడును ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార్ ఖాతా తెరువవచ్చును

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 4½% ఇవ్వబడును ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లువివరము, బ్యాంకునందు తెలుసుకొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుండును.

డి. ఎస్. శాస్త్రి ఎం. ఏ. సర్టి. ఏ. ఐ. బి } సెక్రటరీ
ఎస్. ఎమ్. ఎస్ విజయం ఏజంటు

కేసరీ రత్న త్రయము.

లోధ్ర

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బహిష్టు నొప్పులు, బహిష్టు రాకుండుట ... అధికస్రావము, ... కడుపునొప్పి, ... సంతానహీనత రక్తహీనత, మలబద్ధకము, ... నడుము, కాళ్లు చేతులు ... మంట మొదలగు స్త్రీ సర్వవ్యాధులకు కుదుర్చును

పెద్దబుడ్డి రు 2-0-0 చిన్నది రు 1-10-0

అమృత

రక్తశుద్ధి ద్రావకము

రక్తహీనత మలబద్ధకము, అజీర్ణము ... సొమరితనము మేహవ్రణములు, నరాల బలహీనత ... కడుపులో మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును

పెద్దబుడ్డి రు 2-0-0 చిన్నది రు 1-0-0

ఆర్య

జ్వర నివారిణి. బుడ్డి 1-8 రూ 1-0-0

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల

Kesari kuteerum Egmore, Madras.

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును

కరీం మోటారు టాక్సీ

... హైదరాబాదు ...

సారస్వత మందిరము

చమత్కార రత్నావళి

చమత్కార ప్రశ్నలు- సమస్యలు, పద్యములు పొడుపు కథలు.

శ్రీయుత బి. కొలుట్లయ్యగారు "ప్రారంభ విద్యలో" నొసగిన ప్రశ్న కుత్తరమును వ్రాయుచున్నాము

ఏడక్షరముల మాట

7, 6 అక్షరములు చేర్చిన ఒక రాక్షసుని పేరగును—ముర
2, 6 అక్షరములు చేర్చిన మరియొక పేరగును— జర
1, 4, 3, 7 అక్షరములు చేర్చిన అడకువ అను అర్థ మిచ్చును— వినయము
3, 2, 5, 6, 7 సర్పము పేరగు— యజగరము
4, 5, 7 అక్షరముల కొండ పేరగు— నగము
1, 2, 3 అక్షరములు ఒక సంవత్సరము పేరగు— విజయ
2, 3 అక్షరములు మరియొక సంవత్సరము పేరగు— జయ
3, 7, 4 అక్షరములు ఒక నది పేరగును— యమున
ఇది ఒక పట్టనము పేరగు-ఆమాటయేది?—విజయనగరము

(వన)

భర్తపేరు

చ మమతను తన్న నొక్కచెలి నూవిని నీవిభు నామ మేమనన్
కమలజ గంధి పల్కె కరి, కంది, ప్రజాపతి, చంద్ర, ఆతప
త్రము త్రి వర్ణరాజముగ గూర్చి అందుల మధ్యవర్ణముల్
క్రమముగ గూర్చిచూడు గజగామిని నావిభు నామ మయ్యెడున్

కరి	కంది	ప్రజాపతి	చంద్రి	ఆతపత్రము
సారంగం	సాగరం	విధాత	సోముడు	గొడుగు

రంగధాముడు (ఎన సు)

గీ॥ అక్షర త్రయ నామ భక్ష్యమ్ముగలదు— పకోడి
ప్రథమ వర్ణములోపింప బక్షియగును— కోడి
మధ్యవర్ణము లోపింప మానభేద— పడి
మగును, గావున నిక్కృత కర్థమేమి

(ప శ్రీ)

గీ॥ కలడు దైవజ్ఞు డొక్కడు కాళ్లులేవు
రెండుచేతులు మోముపై నుండు నెపుడు
ముక్కు గలవానిరీతిగా మూలుచుండు
సంతతము మూగవలె చేతి సంజ్ఞచేయు
నొప్పుగా వాని పేరును జెప్పుకొనుడి

ఉ—గడియారము

(ప శ్రీ.)

దశ సమస్యలు— జవాబులు

౧. మిక్కిలి సనాతనమైన వస్తువేది? పరమాత్మ (ఆద్యంత రహితుడు)
౨. మిక్కిలి సుందరమైన వస్తువేది? జగత్తు (భగవత్సృష్టి)
3. మిక్కిలి గొప్పవస్తువేది? ఆకాశము (సృష్టిలోని సర్వము దానియందున్నది)
౪. మానవుని సదా ఆశ్రయించియుండున దేది? ఆశ (అంత్యమువరకుండును)
౫. సర్వోత్కృష్టమైన దేది? నీతి (అది లేనిది మంచి నిలువజాలదు)
౬. మిక్కిలి వేగముగల దేది? మనస్సు (మనోవేగము వాయువేగముకన్న గొప్పది)
౭. మిక్కిలి బలిష్ఠమైన దేది? అక్కర (దీనివలన అన్నికష్టములు సహించవచ్చును)
౮. మిక్కిలి సులభమైన దేది? పరుల కుపదేశించుట, (సులభసాధ్యము)
౯. మిక్కిలి కష్టమైన దేది? తన్నుదా నెఱుంగుట
౧౦. మిక్కిలి జ్ఞానవంతమైన దేది? కాలము (సర్వము దెలిసికొనును)

(అ వేం.)

కళావంతుల సంఘ సంస్కరణము

గౌరావఝుల రామకృష్ణశాస్త్రిగారు
(శతావధానులు)

అక్కటా! ఒక్కని మెప్పుగోరి
నిజసౌఖ్యం బెల్ల బోనాడి, బొ
మ్మకు నైనేసిరీతి భూష
లు న మాన్యంబు వస్త్రాలి, మేల్
రకమా నైకలు, పాడుబొట్టు
వలపుల్, సంగీతముల్ నేర్చి, పొ
ట్టకునై మానము నంటినమ్ము
కొనుమాటల్ గాంతకుం జెల్లునే!

సీ భారత కామినీ పటలి మీ వృత్తులం
బఱికించి శిరసుల వంపుచుండ
భారతాది గ్రంథ వారంబు మీవృత్తి
నమయింపుడీ " ని సాటుచుండ
గాంధి మున్నైన విఖ్యాతి చరిత్రులు
మీ వృత్తులకుం జింత బొవుచుండ
ధర్మశాస్త్రములు నిరాకరించు మీ వృత్తు
లరసి వ్యాఖ్యానముల్ జరుపుచుండ
గీ. సరి[illegible]వధూజనవు తిహీనజాతి యనుచు
జిన్నతనముగం జూడ ని స్సీ! బజారు
సంతలో దేహ మమ్ముట పంతమంటె?
మానవతులారా! యభిమాన మూన వలదె!

చ కరుణను పీడి కాముకులు
గ్రంథము లందమ కిచ్చవచ్చునై
ఖరివె 'యాంధ్ర పూరుషుల
కష్టసుఖ బుల [illegible] కరంబులై
వరలు ధర్మమంచు మును
వ్రాసిరిగాక, వధూటులెప్పుడేన్
బరిణయ మాసి [illegible] కటాక
పద్ధతియే' యది నీతియుక్తమే'

సీ. సంతాన మొదవి [illegible] జన్మోత్సవంబునాం
డెవనితో [illegible]బిరంబు నెక్కవలయు
"యెవని కుమారకుండీ[illegible]డంచడిగినం
జేరి యెవ్వని పేరు జెప్పవలయు
కాశీగయా ప్రయాగల కేగి యెడు తిలో
దకముల తండ్రి పొందంగవలయు
జెండి పేరంటముల్ [illegible]ముననం జేయ, వి
వ్యాంబు [illegible]నితో నందవలయు
గీ॥ కటకటా! ఇహపరంబు [illegible] గంగ గలిపి
మానమర్యాదలనుమాట మఱచి, యొక్క
హీనువకు లొంగియుండుట మానవతికి
జెల్లునే? లోకమంతయు జెడుటంగాక!

మ. అరుదా వేశ్యకు [illegible]
మున్నాక్యల్యోధింపంగ శే
జెఱుంగంజాలము, నేటి కాలమున కీ
హీ క్రొత్తంగాం దెచ్చి మా
శిరమందుంతురె చాలుచాలునసుమా
సిద్ధాంతముగా జేయుచో
సరియేగాని శకుంతలా పరిణ యో
త్సాహంబు వీక్షింపుడీ!

ఆంధ్రులకు ఉన్నత పాఠశాల

(మా. హనుమంతరావుగారు)

హైదరాబాదు నగరమున ఆంధ్రులకొరకు ప్రత్యేక [illegible] నెలకొల్పవలయుననియు, దీనివలన నిచ్చటి యాంధ్రుల యభ్యుదయమునకు మంచిమార్గ మేర్పడుననియు పలువురు ఆంధ్రసోదరులు గోలకొండ పత్రికాముఖమున తమ అభిప్రాయముల వ్యక్తీకరించి యున్నారు. ఈ విషయమునుగూర్చి నా యభిప్రాయము తెలుపవలెనని కొందరు మిత్రులు నాతో ప్రస్తావించిరి కనుక ఈ సందర్భమున నా యభిప్రాయమును ప్రకటించ దలచి వ్రాయుచున్నాను.

దురదృష్టమేమన ఆంధ్రులకొరకు ప్రత్యేకముగ ఉన్నత పాఠశాలవలన అమితలాభము కలుగునను టలో ఎట్టి సందేహమును లేదు. వివేకవర్ధని పాఠశాల మన మహారాష్ట్ర సోదరులకు కలిగించిన లాభమును యిప్పుడు [illegible] సేవాప్తి మనము కన్నులార గాంచుచునే యున్నాము. [illegible] సంస్థ మహారాష్ట్ర భాషావ్యాప్తికెట్టి ప్రోత్సాహమిచ్చుచున్నదో చక్కగా తెలిసికొను వచ్చును. [illegible] ఎక్కడివాని లక్షించినను ఇంతయంతయని ఇరువది సంవత్సరములలో నింత అభివృద్ధి యీ మహారాష్ట్ర సంస్థ కొంత కలిగించినది. ఆంధ్రుల యున్నత పాఠశాల [illegible] త్వరలోనే ఇంతకన్న ఎక్కువ ప్రాముఖ్యతను గడించగలదనుటకు సందేహము లేదు.

వివేకవర్ధని పాఠశాల మహారాష్ట్ర భాషద్వారా అనుకొన్నంత కాకపోయినను కొంతవరకైనను ఈ రాష్ట్రపు ప్రత్యేక స్థితులకెట్టి ఏర్పాటులోనైనను ఉన్నత విజ్ఞానమునకు మార్గమేర్పరచినది. జాతీయభావనలకొఱకు అమితముగా తోడ్పడినది. బ్రిటిషు హిందూదేశములోని మహారాష్ట్ర ప్రాంతముతోను అచ్చటి విజ్ఞానముతోను సన్నిహిత సంబంధమును ఈ రాష్ట్రమువారికి ఏర్పరచినది. మరాఠీ భాషాభివృద్ధికిగూడ నెంతయు సహాయముల సమకూర్చినది ఇంకను కొంతవరకు పనిచేయుచున్నది. ఇందులో సందేహమాత్రము సందియము లేదు.

వివేకవర్ధనివంటి సంస్థ యేర్పాటైనను అవసరమేయని గ్రహించిన మన సోదరులలో కర్ణాటకులు పేర్కొనదగినవారు. ఈ రాష్ట్రములోని కర్ణాటక శ్రీపయత్నమును అనగా ఇట్టి విద్యాలయ స్థాపనోద్యమమును హైదరాబాదు కర్ణాటక సంఘమువారు ఆరంభించుటయేగాక ఆరంభించిరి. కర్ణాటకుల సంఖ్య ఏలకనే వారి యందు ప్రయోజనము కూడ తక్కువగానున్న కారణమువలన వారి ప్రయత్నము ఇంకను ప్రస్ఫుటము అగుటలేదు. కాని కొలదికాలములో వారి యున్నత పాఠశాలను నెలకొల్పి చూపగలరు.

ఈ రాజ్యములో అధిక సంఖ్యాకులగు ఆంధ్రు లీవిషయమున కృషి సల్పుటలేదు. సలిపినచో ఎంతకార్యమయి పను చేయగలరని చెప్పవలెను కాని సంగతి ఏమనగా, ఇట్టి కార్యమున ధనాధికుల తోడ్పాటు ఆత్యవసరము. పాఠశాలలో చదువుకొనుటకు ఆంధ్ర బాలురు ఎందరేని రాగలరు. ఉపాధ్యాయులు ఎందరేని లభించగలరు. కాని మొదట ద్రవ్యమును వ్యయముచేయు ఔదార్యము కలిగిన ధనాధికులు దేశములో లేరనికాదు. కాని వారి యందు అభిమానము ఇగివంతలేదని చెప్పుటకు విచారమగుచున్నది.

ఇంగ్లాండులో కొన్ని చెంతాల కళాయములవలననే వడిపోద్రింగు నటి సంస్థ కనబడిన ఇపుడు [illegible] ఉన్నతస్థితి కచ్చిన మాటయే దీ మంచికి మించిన విద్యాస్థలకలవే సర్వ కార్యక్షయములలో [illegible] ఈ పవిత్ర కృపాము ఆంధ్ర ధనాఢ్యుల యాదార్యమును చాటలేదని ఎవరు చెప్పగలరు? కాని ఈ సహాయముకు [illegible] యైనమూల కారణముల అన్యసోదరు లందరు ఎరిగియున్నారు. ఇట్టి ప్రచండ సంస్థను స్థాపించి పాలించుటకున్న మహాదాతలు విశాల భావములతో ఉన్నత పాఠశాలయొక్క పునాది వైచినచో మన యుద్దేశము నెరవేరుట

[illegible]

అప్పుడు—ఇప్పుడు

భారతీయ దృష్టియందీ విషయమునుండియు నిన్న [illegible] ఇచ్చట [illegible] క్రీ. శ. 1612 నందు ఆంగ్లేయులు గుజరాతు దేశమున సందోక వర్తక స్థానమును నిర్మించుకొనిరి. ఆ వర్తక భండారము నందు తమ సామ్రాగ్రిని యుంచుకొని అచటి సరకులను కొలదికొలదిగా దేశమందలి వివిధ ప్రాంతములకు గొంపోయి అమ్మకొను చుండిరి. క్రమ క్రమముగా క్రీ. శ 1690 లో ఔరంగజేబు కాలమందు బెంగాలు రాష్ట్రమున మూడు గ్రామములను క్రయమునకు దీసికొనిరి. ఆ మూడు గ్రామముల కొత్తపట్టణమునకు దానినిప్పుడు కలకత్తా యనెదరు. అచ్చట ఫోర్టు విలియం అను కోటను నిర్మించిరి. ఆ కోటలో అప్పటి ప్రభుత్వాజ్ఞను గైకొని ఆయుధ పరికరముల నుంచుకొనిరి. కాల క్రమమున ఆంగ్లేయ (కంపెని) వర్తకము వృద్ధియగుటతో పాటు అప్పటి ప్రభుత్వము కూడా బలహీనమై పోయెను. తుదకు క్రీ. శ 1765 లో ఢిల్లి బాదుషా యైన షాహా ఆలంనుండి కంపెని వారు బంగాళా, బిహారు, ఒరిస్సా రాష్ట్రముల సివిల్ అధికారములను సంపాదించిరి. అనగా యిచ్చి పుచ్చుకొను వ్యవహారము లను పరిష్కరించుటయే గాక తత్సంబంధమగు న్యాయాధికారములు కంపెని హస్తగతమయినవి క్రీ. శ 1774లో బెంగాలు రాష్ట్రము నకు ప్రథమ ఆంగ్లేయ గవర్నరు [illegible] నియమింపబడెను. క్రీ. శ 1835 లో సంస్కృత అరబ్బీ భాషలకు మించిన ప్రాముఖ్యత ఇంగ్లీషు భాష కొసగబడెను. క్రీ. శ 1846 లో పంజాబు రాష్ట్రము కంపెనికి సంబంధించినదిగా నిర్ణయింపబడెను. క్రీ. శ 1857 లో భారత దేశము కంపెని చేతులలో నుండి బ్రిటిషు సామ్రాజ్యాధీనమయ్యెను. క్రీ. శ 1880 లో రిప్పన్ ప్రభువు స్థానిక స్వాతంత్ర్యము పురపాలనాధికారము సాగించెను. క్రీ. శ 1885 లో అఖిల భారత దేశీయ మహాజనసభ స్థాపిత మయ్యెను. మిస్టరు హ్యూం అను సత్ హృదయుడగు ఆంగ్లేయుడే యీ దేశీయ మహాజనసభకు మూలాధారుడు. కాంగ్రెసు ప్రారంభ దశ కల్లి దర్బారుల వేడుకాల యాచనల వలె ప్రార్థనా పూర్వకముగా నుండెను.

క్రీ. శ 1919 లో అమృతసరమందు కాంగ్రెసు తన భావ్యమును వీడి సంపూర్ణ జన్మని యగుటచే ప్రభుత్వమును ప్రార్థించు పద్ధతిని వదల కొనెను. క్రీ. శ 1912 లో శాసన నిర్మాణసభా శాసనమంగీకృతమయ్యెను. క్రీ. శ 1914 లో ప్రపంచ మహా యుద్ధము ప్రారంభమయ్యెను. క్రీ. శ 1918 లో ప్రపంచ మహా యుద్ధము సమాప్తమయ్యెను. ఈ మహా యుద్ధమునకై భారత దేశమునుండి పదమూడు లక్షల మున్నూరు బాలురు వేల సైన్యము ఏకోపా ఖండమునకు వెళ్లెను. క్రీ. శ 1917 లో మాంటేగ్యూ భారత మంత్రి భారతదేశమునకు వచ్చెను. క్రీ. శ 1919 లో అమృతసరమందు జలియాన్వాలా బాగు విషాద వృత్తాంతములు జరిగెను. 1919 లోనే కాంగ్రెసు సామాన్య శాసన ధిక్కారమును మొదలిడెను. అది బార్డోలిలో పూర్తి యయ్యెను. క్రీ. శ 1927 లో సైమన్ కమీషను భారత దేశమునకు పంపబడగా ప్రజలచే బహిష్కరింపబడెను. క్రీ. శ 1928 లో నెహరూ రిపోర్టు ప్రకటింపబడెను. క్రీ. శ 1929 లో లాహోరు కాంగ్రెసు తన సంపూర్ణ స్వాతంత్ర్యము బహిర్గత మొనరించెను. క్రీ. శ 1930 లో భారతీయుల కష్టముల నివారించుటకై లండను లో రౌండుటేబిలు సభ యేర్పాటు గావింపబడెను.

[కో రా]

సహకార [illegible]

తంజావూరు జిల్లా సహకార [illegible] టి. ఆదినారాయణ శెట్టిగారు సహకారోద్యమ యుద్దేశముగూర్చి యిట్లు వాకొచ్చిరి.—

గ్రామవాసులను బుణమునుండి తప్పించుటతో మాత్రమే సహకారోద్యమముయొక్క బాధ్యత అంతమొందజాలదు. మంచి వసతి గృహముల నేర్పాటు చేయుట, గ్రామ పారిశుధ్యము వైద్యసహాయము విద్యాభివృద్ధి మున్నగు కార్యములు గూడ సహకారోద్యమము బాధ్యత వహింపవలెను. ఇంతవరకు జరుగనున్న సహకార సమాజముల యొక్క తీర్మానములందును సహకార బ్యాంకులయొక్క పరిపాలనా నివేదికలందును ఈ విషయమే బోధింపబడుచున్నది. ఈ కార్యమునంతయు నిర్వహించుట సహకార బ్యాంకుల యొక్క విధియని మన యుద్యమ నాయకులిదివరకే బోధించియున్నారు. కాని యీ విషయమును జిల్లా సహకార కేంద్రబ్యాంకు లింకను బాగుగ గ్రహింపలేదనియే చెప్పవలసి యున్నది. ప్రస్తుత సమయమున సహకార బ్యాంకులు తమ ఆర్థిక వ్యవహారములను పునః పరిశీలనగావించుకొనుట అత్యవసరమైయున్నది. సహకారోద్యమము వలన కలిగిన తక్షణపు భారముల యుద్యోగులు నియమించబడుట ముఖ్యావసరమయియున్నది.

ప్రస్తుతము సహకారశాఖ క్రిందపనిచేయుచున్న అధికారోద్యోగులు సహకార యూనియనులచే నియమింపబడిన సూపరు వైజరులను సహకార బ్యాంకులచే నియమింపబడిన ఇన్‌స్పెక్టరులును అయి యున్నారు. ఈ శాఖ క్రింద పని చేయుచున్న ప్రభుత్వోద్యోగులు సహకార సంఘములయొక్క రిజిస్ట్రేషను ఆడిట్టులకు సంబంధించిన పనులను కనిపెట్టుట వారికి తగిన పనులు. నాయభిప్రాయము కాని ప్రభుత్వోద్యోగులు గ్రామములలో ఎక్కువ కాలము గూర్చుండి సహకార సంఘములయొక్క ఆర్థిక వ్యవహారములను సన్నిహితముగా పరిశీలించుటకు సాధ్యపడదు. కట్టియీ పనియంతయు సాధ్యమగునంత వరకు అనధికారోద్యోగులే నిర్వహించుచు నుండవలెను. అంతేగాక యీ శాఖయందు ప్రభుత్వోద్యోగుల యవసరముకూడ అంతకంతకు తగ్గిపోవలసి యున్నది

కంతోకాలము పట్టుచు ఇట్టిఘన సంకల్పము ఫలింపబడి సామర్థ్యము అధికారము ఐశ్వర్యము కల మహాశయుల హృదయములలో ఉద్భవించుటయే అలక్ష్యముగ నున్నది.

అన్నిటికంటె మించి ఈ యుద్యమమును తమ జీవితముయొక్క ప్రధాన కర్తవ్యముగా నిర్ణయించుకొని, స్థిర సంకల్పముతో ముందు అడుగుపెట్టు ఆంధ్ర పుత్రుడు కావలసి యున్నాడు. ఈ గౌరవము నెవరికి ఎప్పుడు ప్రాప్తమగునో చూడవలసియున్నది. దైవానుగ్రహమున మనకిట్టి లాభము త్వరలో లభించుగాక!

రౌండు టేబిలు సభా వార్తలు

సర్వ సమసమావేశము రౌండు టేబిలు సభలో ఇండియా బ్రిటిషు దేశముల ప్రతినిధులందరునుగూడ నిగ్రహము ఫెడరలు రిలేషన్సు కమిటీగా ఏర్పడిరి ఈ కమిటీవారి మొదటి సమావేశము నవంబరు ౨౮ తేదీ మధ్యాహ్నము జరిగినది సభ ముగిసిన పిమ్మట కమిటీవారీ ప్రకటనను చేసిరి —

నేటి సభకుగూడ ప్రధాన మంత్రి రామ్సే మెక్డొనాల్డుగారే అధ్యక్షత వహించిరి లార్డు చాన్సెలరు శాంకే ప్రభువుగారు సూచించిన శీర్షికలపైని కమిటీలో మొదట సామాన్య చర్చ జరుగవలెను పిమ్మట ఒక్కొక్క శీర్షికకు సంబంధించిన విషయములను గూర్చి సాకల్యముగా చర్చించి యభిప్రాయములను తెలియజేయుటకు తగిన సూచనలను చేయు నొరకు ఒక్కొక్క శీర్షికకు నొక ప్రత్యేక ఉపసంఘమును నియమింపవలెను ఈ ప్రత్యేకోప సంఘములవారు పంపిన నివేదికలనుగూర్చి సంపూర్ణ ఫెడరలు రిలేషన్సు కమిటీవారు మరల చర్చించవలెను వీరు తమ అభిప్రాయములను వేరు తీర్మానముల రూపమున సిద్ధపరుపవలెను" అని ప్రధాన మంత్రి తెలిపెను శాంకే ప్రభువు సూచించిన శీర్షికలను తాత్కాలిక కార్యక్రమమునందు చేర్చుటకంగీకరింపబడెను. ఈ శీర్షికలకు మొదట నొక ఉపోద్ఘాతము [(పియాంబులు] చేర్చుటను డొమినియను అను పదమును గూడ చేర్చుటకు వీలగునట్లు పదములను మార్చవలెనని కొందరు సూచింపగా దానిని గూర్చి చాల చర్చ జరిగినది ఈ పదమును శాంకే ప్రభువుగారి శీర్షికలను ప్రస్తావన మాత్రమే చేర్చవలెను కాని దీనినే ఉద్దేశింపబడిన రాజ్యాంగ విధాన లక్షణమును నిర్వచించునట్టి తొలి పలుకుగా చేర్చగూడదని అంగీకరింపబడెను మొదటి శీర్షిక యొక్క ఆవశ్యకమును శాంకే ప్రభువు వివరించెను చెయిర్మను బిజనసు కమిటీ వారితో నాలోచించి సబు కమిటీ సభ్యులను నియమింపవలెనని అంగీకరింపబడెను ఫెడరలు స్ట్రక్చరు నాదలి ముఖ్యాంగములను దీని వివిధ రూపములను గూర్చి చర్చించి ఈ సబ్ కమిటీ వారు నివేదికను పంపవలసి యున్నది

సబుకమిటి సభ్యుల పేర్లు

చైర్మను శాంకే ప్రభువు సభ్యులు ౧ లార్డు ... ౨ సర్ శామ్యూలు హోరు ౩ లోధియను ప్రభువు ౪ భోపాలు నవాబు ౫ బికనీరు మహారాజా ౬ సర్ అక్బరు హైదరీ ౭ సర్ మిర్జా యిస్మాయిలు ౮ కర్నలు హాక్సరు ౯ వి యస్ శ్రీనివాస శాస్త్రి ౧౦ సర్ తేజ బహదూరు సప్రూ ౧౧ సర్ సి పి రామస్వామి అయ్యరు ౧౨ ఎం. ఆర్ జయకరు ౧౩ సర్దారు ఉజ్జలసింగు ౧౪ ఎం ఏ జిన్నా ౧౫ సర్ మహమ్మదు షఫి ౧౬ గవిను జోను ౧౭ ఏ రామస్వామి మొదలియారు ౧౮ సర్ సుల్తాను అహమదుగార్లు మొత్తము ౧౯ మంది

ఫెడరలు సబు కమిటీ ప్రథమ సమావేశము

ఫెడరలు రిలేషన్సు కమిటీ వారిచే నియమింపబడిన ఉపసంఘమువారి మొదటి సమావేశము డిసంబరు ౧ తేదీన శాంకే ప్రభువు అధ్యక్షత క్రింద జరిగినది నాడు వివరములను గూర్చి చర్చ యేమియును జరుగలేదు ప్రారంభ విషయములనుగూర్చి మాత్రమే చర్చజరిగినది శాంకేగారి శీర్షికలలో కొన్నిటికి పరస్పర సంబంధము కలదు కాన అట్టి అనుబంధ విషయములను గూర్చిగూడ ఈ ఉపసంఘమువారు చర్చింపవలసియే యుండును గాని కేవలము ౧—౨ శీర్షికలనుగూర్చి మాత్రమే చర్చించి యూరకుండగూడదు ౩—౬ శీర్షికలకు పరస్పర సంబంధము కలదు అని నిశ్చయింపబడెను

బర్మాను ఇండియానుండి విడదీయుట

బర్మాదేశమును ఇండియా దేశమునుండి విడదీయవలెనను సిద్ధాంతమును రౌండు టేబిలు సభవారామోదించిరి

హిందూ ముస్లిం సమస్య

మూడు వారములనుండి హిందూ ముస్లిం సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించిరి ... ముసల్మానులకు ప్రత్యేక నియోజక వర్గములను కోర్కె

స్థానిక వార్తలు

ఆంధ్ర మహిళా సభ

రేపు స్వదేశీలీగు హాలు కందస్వామి దేవాలయము వద్ద సాయంత్రం ౩ గంటలకు ప్రత్యేకముగ స్త్రీల సభ జరుగును. "స్వదేశీ గూర్చి స్త్రీల కర్తవ్యము" అను విషయమున ఉపన్యాసములు జరుగును

ఉస్మానియా బోధనాభ్యసన కళాశాల

ఈ కళాశాల యున్నచోట ప్లేగు ప్రబలుటచే ఒక నెల యేడు రోజుల సెలవు బుధవారమునుండి యొసగ బడినది

నూతన తపాల బిళ్లలు

నూతన రకపు తపాల బిళ్లలు సిద్ధపరచుటకు నిజాం ప్రభువుగారు అనుమతి నొసగిరి వీనిపై చార్మినారు, హైకోర్టు, ఉస్మాన్ సాగరు, బీదరు పాతకాల దౌలతాబాదు మొదలగువాని బొమ్మలుండును

మాధవరావు గారు

మైసూరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులగు వీరు సికింద్రాబాదుకు వచ్చియున్నారు

ఆంధ్రజన కేంద్రసంఘ సమావేశము

ఈ సమావేశము నిన్న సాయంకాలము జరిగినది. ఇందు ఆంధ్ర మహాసభ ద్వితీయ సమావేశము దేవరకొండ తాలూకాలో ఫర్వర్ది నెలలో జరుపుటకును, బహిరంగ సభల గష్తీని రద్దుచేయుటకై కోరుటకు బహెమన్ ౧౩ వ తేదిన సభ జరుపుటకును, పండిత కేశవరావుగారి వితంతూద్వాహ శాసనముగూర్చి మనమంతా రావుగారు సైటులో యొసగునట్లును ఈ విషయమున జిల్లాలనుండి వచ్చిన మహజర్లను శాసనసభకు పంపుటకును, వెట్టి చాకిరీ లఘుపుస్తకము కన్నడభాషలో కూడ ప్రకటించుటకును ఇదేవిధముగ మద్యపానము నిర్బంధ ప్రారంభవిద్య గూర్చి లఘుపుస్తకముల వ్రాయించవలయు ననియు తీర్మానింపబడినవి.

యాదవ మహాజన సమాజము

హైదరాబాదు యాదవ సమాజముయొక్క అత్యవసర సమావేశము నవంబరు ౨౮ వ తేదిన ఇసామియా బజారులో నున్న దాసు మందిరమున సాయంత్రము ౪ గంటలకు గంగవలోయిన రామచంద్రయ్య యాదవగారి యాజమాన్యమున జరిగెను. అందు చెన్న రాజధానియందున్న సమస్త యాదవులు "యాదవ" యను కులనామమును చేర్చి గవర్నమెంటువారి లెక్కలందున్నారు వానిలో వ్యవహరించుటకును,

---

స్థానములను ప్రత్యేకముగ వారికిచ్చుటకును అంగీకరించుచో ఇతర విషయములను తామంగీకరించెదమని హిందూ ప్రతినిధులు తమ ఇష్టమును జూపుచున్నారు ఈ పద్ధతుల ననుసరించి రాయబారములు జరుగుచుండెను ఈ షరతులను ఇండియాలోనున్న ముసల్మానులు అంగీకరింపజాలమని తెలియజేసిరి ఇండియాలో నున్న ముసల్మానులు కూడదనుటచే తాము సంయుక్త నియోజక వర్గముల నంగీకరింపజాలకున్నారమని అగాఖానుగారును ఇతర ముసల్మాను నాయకులు స్పష్టముగ లిబరల్సు హిందూ నాయకులతో చెప్పిరని తెలియుచున్నది

ప్రథమ ఉపసంఘములో చర్చ

డిసంబరు ౨ వ తేదిన ప్రొవిన్సియలు కమిటీ సమావేశము జరిగెను. సప్రూగారికిని శ్రీనివాస శాస్త్రి గారికిని సమాఖ్య విధానము గూర్చి భిన్నాభిప్రాయము కలిగెను. శాస్త్రిగారు అధినివేశ ప్రభుత్వమే ముఖ్య సమస్య అని తెలిపిరి

డిసంబరు 3 వ తేదిన బ్రిటిషు ఇండియాకును సంస్థానములకును సంబంధించిన విషయములనుగూర్చి చర్చ జరిగెను. సమాఖ్య పద్ధతి యొక్క స్వరూపము స్థిరపరచుటకు చాల కాలము పట్టునని తలంపబడు చున్నది.

నిజాం రాష్ట్రములో కూడ ఇదే విధముగ చేయునట్లును ప్రజలు, నిజాం ప్రభుత్వమునకు అను ప్రార్థించుచు తీర్మానములు చేయబడెను.

స్వదేశీ లీగు సభ

నిన్న సాయంత్రము దేవిడీ బాగులో పండిత కేశవరావుగారి యాజమాన్యమున స్వదేశీలీగు పక్షమున బహిరంగ సభ జరిగెను అందు రాజు చంద్రశేఖరు ... ఫజలు రహిమాన్ వాదసాత్రి మాణిక్యంతి రావుగార్లు హైదరాబాదు ఆర్థిక స్థితిగూర్చి ఉపన్యసించిరి. వివరములు రాబోవు సంచికలో ప్రకటింపబడును

ఉస్మాన్ యారుద్దౌలా కుమారులు

నిన్నటి రాత్రి ... జరిగిన ... విద్యార్థి వరులగు నవాబు ఉస్మాన్ యారుద్దౌలా బహదూరు కొమాళ్లు ... గుర్రము పడుటచే వీరికి తీవ్రముగా గాయములు తగిలినవని తెలియుచున్నది.

ఎస్ ఎల్. ఎస్]

గోలకొండపత్రిక
ప్రమోదూతనామ సం|| మార్గశిర బ|| ౧
శనివారము

మన స్థితిగతులు

స్వదేశీ లీగు పక్షమున నిన్న దేవిడీ బాగులో జరిగిన బహిరంగ సభ చాల ముఖ్యమైనదని చెప్ప వచ్చును. ఈ సభ కధ్యక్షత వహించిన పండిత కేశవరావుగారు కరోడ్గిరి మహసూలువలన ప్రజలకు నష్టము కలుగుచున్నదని అనేక ద్వార తెలిపిరి. ఈ కరోడ్గిరి మహసూలు (సుంకపు పన్ను) కొన్ని వస్తువులపై మూడు నాలుగు సార్లు తీసికొన బడును. ఈ దేశమునందు తయారగు వస్తువులే నగరమునకు గొని తెచ్చిన వానిపై పన్ను విధించుట చోద్యముగ నున్నది. ఈ విషయమొక యుదాహరణము వలన బాగుగ తెలియ గలదు. ఒక నేతగాడు షోలాపూరము నుండి నూలు తెప్పించిన మొదట ఈ నూలు ఈ రాష్ట్రమునకు దిగుమతి చేయబడినందున దానిపై సుంకము వసూలు చేయబడును. ఆ నేతగాడు ఈనూలుతోనే నేసిన వస్త్రములను విక్రయమునకు తెచ్చిన మరల సుంకము వసూలు చేయబడును. ఆ వస్త్రములనే ఒకడు కొనివేరొక చోటికి తీసికొనిపోవ నక్కరలేకున్న వస్త్రములకు సుంకము విధింప బడును. ఈ ప్రకారము సుంకము అంటగట్టుటచే ఇచటి పరిశ్రమలకు తీరని నష్టము కలుగుచున్నది. మేమిది వరకెన్ని యోసారులు సూచించినట్లుదయా మయులగు ప్రభుత్వమువారు దేశీయ పరిశ్రమ లభివృద్ధి జెంద వలయునని కోరుదురేని ఈ కరోడ్గిరి మహసూలును వెంటనే తొలగించ వలయును.

రామ చంద్ర నాయకు బారెట్లా గారు హైదరాబాదు ప్రస్తుత ఆర్థిక స్థితిని దెలిపి విద్యార్థులను గ్రామముల స్థితి బాగుపడుటకు పూను కొనుటకై ప్రబోధించిరి. ఫజలుర్రహిమాన్ సా॥ తెలిపినట్లు ప్లేగు, కలరా మున్నగు అంటు వ్యాధుల వలన జనసంఖ్య తగ్గుచున్నది. ప్రజలకు వైద్య సహాయము లభించుట లేదు. ప్రజలు విశ్వసించిన వారు కానందున ప్రభుత్వము వారు చేయుచున్న సహాయము సైతము లాభము పొందుట లేదు. గ్రామముల పారిశుధ్యముకూడ బాగులేదు. అందు వలననే మరణసంఖ్య అధికముగ నున్నది. ఇప్పుడు యేదో యొకవిధ ప్రజలు యుండుట ఈవిషయమున ప్రభుత్వము వారికన్న ప్రజలే తగు కట్టుబాట్లు చేసికొన వలసి యున్నది. గ్రామములో విద్యావంతులు తమ తోడి సోదరుల క్షేమలాభములను దృష్టియందుంచుకొని వారికి ఆరోగ్య విషయమునన్ను ఇతర విషయములందున్ను బోధించిన కొలది దినములలో గ్రామముల స్థితిగతులు కొంత వరకైనను బాగుపడు ననుటకు సందియము యుండదు.

మాడపాటి హనుమంత రావు పంతులుగారు నుడివినట్లుల తెలంగాణములోనే కలుముకాణాలు అధికముగ గలవు. మత్తు పదార్థముల గొరకు ప్రభుత్వమువారి వారే యీ ప్రోత్సహించు చున్నారని దేశాభి మానులను గొన్నుచున్నారు. అబ్కారీ ఆదాయము ప్రతి సంవత్సరము పెరుగుచుండుటయే దీనికి నిదర్శనము. మత్తు పదార్థముల ధరలు హెచ్చిన వానిని యుపయోగించు వారిసంఖ్య తగ్గుచుండుట లేదు. కనుక ప్రభుత్వమువారు త్వరలో తాగుడు పద్ధతి నిర్మూలించుటకు నూతన పద్ధతి ప్రవేశపెట్ట వలయును.

ఇచట దేశాభ్యుదయ వృద్ధికై పాటుబడువారే అరుదు. ఉన్నవారైనను ప్రచారముచేయుదలచినను బహిరంగ సభల గష్తీ వలన ఆటంకము కలుగుచున్నది. ప్రభుత్వమువారు బహిరంగ సభలకై అనుమతి నొసంగుచున్నను సభా సమావేశకులకు అనుమతి పొందుటకు కొంత కాలము ప్రయత్నింప వలసి వచ్చుచున్నది. దీనిచే సమయము మించి పోయి చేయదలచుకొనిన సభ వలన అంతగా లాభము కలుగుచుండుట లేదు. దేశము నందావరించియున్న అంధకారమును తొలగించుటకు ప్రస్తుతము ఉపన్యాసములే అవసరమై యున్నవి. ప్రజలలో ప్రబోధము కలిగిన వారిప్పుడు కార్యాచరణకై గడంగుదురు. కనుక దేశాభివృద్ధికలుగ వలయునన్న ఈ బహిరంగ సభల గూర్చిన గష్తీని ప్రభుత్వము వారు వెంటనే రద్దుచేయ వలయును. ప్రభుత్వము వారు రాజకీయ సభలకై అనుమతి పొంద వలయునను నిర్బంధ ముంచినను, ఉంచ వచ్చును. కాని విద్యా, సాంఘిక విషయిక సభలకై ఎట్టి నిర్బంధముల నుంచ రాదని మేము కోరుచున్నాము.

సంగ్రహవార్తలు

ఈ జిప్టు ప్రభుత్వము వారు దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహ మొసగుటకై దిగుమతి పన్నుల హెచ్చించిరి.

* * * * *

ఆస్ట్రేలియా నివసించే గవర్నరు జనరలుగా నియమింపబడెను.

* * * * *

అమెరికాలో ౨౦ లక్షల మంది పనిలేనివారు కలరట.

* * * * *

రౌండు టేబిల్ సభయొక్క భారతీయ ప్రతినిధులు కొందరు డొమినియన్ ప్రభుత్వము బాధ్యతాయుత ప్రభుత్వము వారల బ్రిటిషు వారెత్తుకొనుట లేదని గోలపెట్టుచున్నారట.

* * * * *

బర్మా రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకు మరియొక రౌండు టేబిలు సభను జరుపుటకై బర్మా ప్రతినిధులు కోరుచున్నారు.

* * * * *

బొంబాయిలో కాంగ్రెసు బులెటిన్ విక్రయించినందున ఇరువురికి చెరి ఆరునెలల కఠిన శిక్ష విధింపబడెను.

* * * * *

సప్రూగారు లండన్ నగరమున లిబరల్ పార్టీనుండి తొలగి పోయిరి.

* * * * *

బొంబాయిలో విదేశ వస్త్ర విక్రయము మాపుటకై కాంగ్రెసు వలంటీరులు నిరశన వ్రతము బూనుచున్నారు. దీనిచే విదేశ వస్త్ర విక్రేతలు మరమ్మూ కరిగి వారు కాంగ్రెసు సంఘముతో ఒడంబడిక చేసికొను చున్నారట.

* * * *

రంగూనులో భూకంపము వలన ౨౦ మంది గాయపడిరి.

* * * * *

బ్రిటనులో మరల బొగ్గుగనుల సమ్మె సంభవించినది.

* * * * *

బొంబాయి నగరమున నిన్న గాంధీ దినమనువారు జాతీయ పతాకము నెలకొల్పుటకు మ్యాన్యుడీ యువకులు ప్రయత్నించ పోలీసువారు లాఠీలు ప్రయోగించుటచే వెయ్యిమందికి గాయములు తగిలినవి.

హార్డింజి ప్రభువు

ఆగమనము

పూర్వపు రాజప్రతినిధియగు వీరు గురువారము రాత్రి ౧౦ గంటలకు ప్రత్యేక రైలుబండిలో ఔరంగాబాదునుండి కాచిగూడ స్టేషనుకు వచ్చిరి. స్టేషనంతయు పతాకములచే అలంకరింపబడెను. రైలుబండి రాగానే రెసిడెంటుగారు హార్డింజి ప్రభువు కూర్చొనియున్న బండిద్వారము తెరచి స్వాగత మొసగిరి. మహారాజా బహదూరును ఎరుక పరచిరి. తరువాత మహారాజాగారు యువరాజులను ఇతర అధికారులను ఎరుకపరచిరి. వీరందరు దర్బారు డ్రెస్సులో నుండిరి. హార్డింజి ప్రభువుకు స్వాగత మొసగుటకు దాదాపు ముఖ్య అధికారులును నవాబులును వచ్చియుండిరి. ప్రభువుగారు రెసిడెంటుగారితో మోటారు నెక్కి ఫలక్నుమాకు విచ్చేసిరి. స్టేషను వెలపల ప్రజలు గుమిగూడి యుండిరి.

నిజాంప్రభువు

మహా ఘనతవహించిన శ్రీ నిజాం ప్రభువుగారు పదకొండు గంటలకు హార్డింజి ప్రభువును సందర్శించిరి. దీని బదులుగ హార్డింజిగారు ౧౧=౩౦ గంటలకు కింగ్ కోఠీకి విచ్చేసిరి. క్షేమలాభముల విచారించిరి.

ప్రభుత్వవిందు

గురువారమునాడు రాత్రి చౌమహల్లారాజనగరులో ప్రభుత్వవిందు జరిగెను. అందు శ్రీ నిజాం ప్రభువుగారు హార్డింజి ప్రభువు గుణగణముల పొగడిరి. వీరు రాజప్రతినిధిగానున్న కాలమున సంస్థానాధీశులకు మిత్రులై యుండిరనియు ఇచటి ప్రజల అభివృద్ధికై చేయుచున్న కార్యములను వీరు బాగుగ గమనించియుండిరనియు తెలిపిరి. నిజాం ప్రభువుగారు హార్డింజిగారు కోరిన విషయమును తమ భారతదేశముయొక్క కొలదికాలపు పర్యటనముచే తెలిసికొనెదరు గాకయనియు వారు క్షేమముగ స్వదేశమునకు చేరుదురు గాకయనియు కోరిరి.

దీనికి హార్డింజి ప్రభువు ఇట్లు ప్రత్యుత్తర మొసగిరి.

మీరు సూచించిన ప్రియవాక్యములకు నేనెంతయు కృతజ్ఞుడను. నేను మీ తండ్రిగారు కీర్తిశేషులైన పిమ్మట ప్రథమ పర్యాయమిచటికి వచ్చితిని. ౧౯౧౩ లో మరియొకసారి వచ్చితిని. ౧౯౧౪ లో మీరు తుర్కీస్థానమును గూర్చి చేసిన సహాయమును నేను మరచియుండలేదు. మీరు గత మహా సంగ్రామమున కోట్లకొలది ధనము నొసగిరి. అందుచే మీరు మహా సంగ్రామము ముగిసిన పిమ్మట బ్రిటిషు ప్రభుత్వమునకు విశ్వాసయుక్తమైన స్నేహితుడు [Faitful Ally] అను బిరుద మొసగబడెను. ఇదిగాక హైదరాబాదు సంస్థానము ౧౫౦ సంవత్సరములనుండి కూడ బ్రిటిషు ప్రభుత్వము నకు విధేయత గనపరచినది. ఈ బిరుదము నిజమైనదియని మీరు గనబరచిరి. నిజాం ప్రభుత్వ ఆర్థికస్థితులు అభివృద్ధి స్థితిలో నున్నవని తెలిసికొని నేను సంతసించుచున్నాను. మొత్తము ఉస్మానియా కోట్ల ౭౭ లక్షలలో ౨౧ లక్షలే విద్యకై వెచ్చించుట సంతోషకరము. ఇప్పుడు నా ప్రత విషయమును అభివృద్ధియు గనబడుచున్నది. అన్నిటికన్న ముఖ్యమైనది నగరాభివృద్ధిని చెప్పవచ్చును. రౌండు టేబిల్ సభవలన భారతదేశమునకు శాంతి ఐశ్వర్యము సుఖము లుండుగాక యని కోరుచున్నాను.

సందర్శనము

హార్డింజి ప్రభువు గోలకొండ దుర్గము నిజాంసాగరము మున్నగు స్థలముల దర్శించిరి. ఫలక్నుమా పాలెసు పతేమైదానమున సైనిక ఖేలనములను వీక్షించిరి.

హైదరాబాదు వీడుట

వీరు నిన్నరాత్రి ౧౦ గంటలకు ఆలూబాలాలో ప్రత్యేక రైలుబండిపై నెక్కి బెంగుళూరునకు పోయిరి.

మహాత్ముని ఆరోగ్యము

ఎఱ్ఱవాడ చెరసాలలో గాంధీమహాత్ముని కొట్టులోనే మహాత్మునిచే సహాయకుడుగా నుండిన శ్రీ కేల్కారు గారి శిక్ష కాలము పూర్తియగుటచే అతనిని విడుదలచేసిరి. కేల్కారుగారు నవంబరు ౩౦ తేది రాత్రికి అహమదాబాదు వచ్చిరి.

ఇప్పుడు సాబర్మతీ ఆశ్రమమునకు వచ్చిన కేల్కారుగారు భారతమాత మహాత్మునకు పరిచయముగా మహాత్ముని గదిలో నుండిరి.

మహాత్ముని ఆరోగ్యస్థితి

డిసెంబరు ౧ తేది సాయంకాలము సబర్మతి ఆశ్రమమున ప్రార్థనలు జరిగినపిమ్మట కేల్కారుగారు ఆశ్రమవాసులతో కొంతసేపు ఇష్టాగోష్ఠిగా మాటలాడిరి. వారిట్లు తెల్పిరి —

గాంధీమహాత్ముడు మొత్తముమీద ఆరోగ్యముగానే యున్నాడు. ఇదివరకు ౧౦౪ పౌనులుండెడివారు ఇప్పుడు ౧౦౧ పౌనులున్నారు. ఎఱ్ఱవాడ సెరమహాత్మునకు సదనము మన మలబద్ధము తటస్థించినది. ఆరోగ్యమును కాపాడుకొనుటకు మహాత్ముడు ఆహార పదార్థములను ప్రయోగము పరీక్ష చేయుచున్నాడు. ఇటీవల మహాత్ముడు పాలను పెరుగును గూడ వదలివేసెను. భగవద్గీతను చదువుట, రాట్నమును త్రిప్పుట యీ రెండు పనులనే మహాత్ముడు చాల సేపు చేయుచుండును. సబర్మతీ ఆశ్రమములో నున్నవారి కందరికిని చిన్న పిల్లలకును గూడ మహాత్ముడు విడివిడిగా లేఖలను వ్రాయుచుండును. ఎల్లప్పుడును వారినిగూర్చియే ఆలోచించుచుండును. దేశమునందు సత్యాగ్రహము తీవ్రముగా జరుగుచున్నను దేశీయులు అహింసను కాపాడగలుగుచున్నందులకును ఈ సబర్మతీ ఆశ్రమమువారు చేయుచున్న పనికిని మహాత్ముడు చాల సంతసించెను.

భారతదేశ మైశ్వర్యముతో తులదూగుచున్నదా?

ఎడ్వర్డు థామ్సన్ గారి అభిప్రాయము

భారతదేశము ఐశ్వర్యముతో తులదూగుచున్నదను వార్త పుట్టించుటకును భారతదేశమునకు బ్రిటిషు దేశమునకు సంబంధముండుటవలన బ్రిటిషు దేశమున కత్యధికమగు లాభము కలుగుచున్నదను భావము కేవలము అతిశయోక్తియే. బ్రిటిషు దేశము సంపన్నముగా నుండవలెనని భారతదేశము పెంటిమాత్రమును విడువగూడదను దురభిప్రాయమును పూర్తిగా తొలగింపవలెను. భారతదేశముయొక్క ఋణమును, భారతదేశమునందు బ్రిటిషుదేశముయొక్క వ్యాపారమును బ్రిటిషుదేశమువారచట నిక్షేపించిన మూలధనమును గూర్చి ప్రభుత్వమువారు వెంటనే విపరముగా ప్రకటన చేయవలెను. ప్రస్తుతము భారతదేశమునందలి ప్రజల జీవస్థితి మిక్కిలి అధమాధమముగానున్నది గాన దీనిని చక్కబరుచుటయే నాటిన సంస్కరణములలో ముఖ్య విషయముగా నుండవలెను. కావున రౌండుటేబిల్ సభవారు భారతదేశ ఆర్థికసమస్యను గూర్చియే ముఖ్యముగా ఆలోచింపవలెను. మంచి రోడ్లుండవలెను. అందరికిని విద్య నేర్పవలెను. ప్రజలకు అధికముగా సహాయము చేయవలెను” అని మాత్రమే పనవారా తీర్మానించిరి. అందులకు కావలసిన ధనమును సమకూర్చుటను గూర్చి యేమియును ఆలోచింపకుండ సభను చాలించిరి. ఇప్పుడున్న [illegible] మిక్కిలి హీనమగు స్థితియందే భారతదేశమునందు కలుగగలదు.

ఆధునిక భారత నారీమణులకు వలయు విద్య

స్త్రీ గృహిణిగ యుండుటకును మాతృ స్థానము నలంకరించుటకును కావ్య ఉపయోగ పడవలయును

మన దేశమునకు ఆచారములకును తగిన విద్యావిధానము సిద్ధపరచవలయును

(శ్రీమతి ఆలూరు సీతాలక్ష్మమ్మ గారు హనుమకొండ)

స్త్రీ పురుష భేదములేక సమస్త జనులకు విద్య ఆవశ్యకము. విద్య లేనివారు పశువులతో సమానము. అయితే విదేశములందుగాని లేక శాస్త్రవ్యక్తులచేతగాని మన ఆచారము ననుసరించియే విద్యావిధాన మేర్పడవలెను. అట్టి నీతివిద్య మనదేశమున నిట్లు లేదు. పాశ్చాత్య విద్య నిచ్చట తెచ్చిపెట్టి యున్నారు. అచ్చటి సంప్రదాయములకును అచ్చటి జీవయాత్రా విధానమునకును తగియుండవచ్చును కాని ఇచ్చట అట్టివిద్య ఫలవంతము కాలేదని మనయొక్క అనుభవమే మనకు నేర్పుచున్నది. గడచిన సుమారు నూరు సంవత్సరములుగ మన బాలురకు నేర్పిన విద్యయొక్క ఫలమేమన మన్ని పరీక్షలయందు కడతేరినను ఎచ్చటనైనను నౌకరి కుదరనియెడల జీవనోపాయము లేక తహతహలాడుట, మన మతమునందును ఆచారమునందును పెద్దలయందును గౌరవము తగ్గుట, సత్ప్రవర్తన విడయు మానవ పూర్వీకుల నియమములను మల్లంఘించుట కుదకు జీవయాత్రయొక్క పరమావధి ఇది యని ఎఱుగజాలక యున్నారు. మరియు మితిమీరిన మానసిక పరిశ్రమచే దేహదారుఢ్యము చెడి మనవారియొక్క పటుత్వము తగ్గి అల్పాయువు లగుచున్నారు. ఇట్టి ఫలములొసగిన విద్యనే ఎఱిగి ఎఱిగి స్త్రీల కంటగట్టిరి, మరే ఫలము ఏదుండదగునో చదువరులే ఊహించదగును గాక! పూర్వకాలమున మన యువతులు విద్య నేర్చి మిక్కిలి జ్ఞానవంతులై ఉత్తమ గృహిణులై పతివ్రతలై కీర్తిగాంచిరి. ఇప్పటికిని ప్రతి హిందూ గృహమున సీతాదేవి, సావిత్రీదేవి, అనసూయాదేవి, దమయంతీదేవి. మొదలగువారి నామములు భక్తితో స్మరణ చేయబడుచున్నవి. ఉత్తమ స్త్రీ ధర్మముల నెఱుగ వలెనన్న వారి జీవచరిత్రల స్మరించిన చాలును. వీరందరును విద్య నేర్చినవారే. అయితే వారు నేర్చిన విద్య సనాతన ధర్మములను అనుసరించి యుండినది కనుక స్త్రీ పురుషులకు స్వాభావికముగా నుండు భేదముల ననుసరించియే సనాతన ధర్మకర్తలు వారికి తగిన విధముగను విద్యావిధానములను నియమించిరి. తదనుసారము ప్రవర్తించుట వలననే ఇట్టి నిరంతర కీర్తిని మన పూర్వీక స్త్రీలు వహించిరి.

ప్రకృతిలో స్త్రీ గృహిణిగ యుండుటకును మాతృస్థానము నలంకరించుటకును సృజింపబడినది. స్త్రీ విద్య ఈ రెంటికిని ఉపయోగ పడవలయును. అట్లు లేనియెడల ఆధునికవిద్య నభ్యసించి కృతార్థులై పాశ్చాత్య స్త్రీలవలె స్వతంత్రేచ్ఛ గలిగి పురుషునితో పోటాపోటి చేయుచు వివాహములను మానుకొని గృహిణీ ధర్మ నిర్వాహకము నుండి తప్పించుకొనుటకు యత్నించుచు స్త్రీ మార్దవమును రూపుమాపుచు భగవద్గీతయందు శ్రీకృష్ణ భగవానులు చెప్పినట్లు, కులధర్మమును మానిన స్త్రీలే వర్ణసంకరమునకును కులక్షయమునకును కారణభూతు లగుదురు” అనునట్లు మనదేశమున కూహింపరాని కష్టములను తెచ్చిపెట్టగలరు. కాబట్టి కుశాగ్రబుద్ధిగల అనుభవశాలు లీ విషయములను గుర్తించి మనదేశమునకు ఆచారమునకు, తగిన విద్యావిధానము నేర్పరిచి పూర్వ స్త్రీల ఉత్తమ లక్షణములను ఇప్పటి స్త్రీలయందు ఎన్నడు పునరుద్ధరింతురో గాదే మనదేశము నకు క్షేమమగును. మరియొక వ్యాసమునందు మన స్త్రీలకు తగిన విద్యావిధానమును గూర్చి కొంతవట్టుకు ఉపన్యసించ దలచి యున్నాను.

కరీంనగరము

[స్వకీయ విలేఖరి]

నవాబు బసాలతుజా॰ బహాదురు ఆగమనము

24 వ తేది శుక్రవారము నాడు ఉదయము 8 గంటలకు నవాబు బసాలతుజా॰ బహాదురు ఓరుగల్లునుండి ఇచ్చటికి విచ్చేసిరి. నాడు ప్రభుత్వ కార్యాలయము లన్నియును పాఠశాలలును తెరవబడియెను. నవాబుగారి వెంబడి మూలే దారు సా॥ ను సదరు మొహతెమీం తాలీమాతు కూడ నుండిరి. శ్రీవారు ఉన్నత పాఠశాల అవ్వలు తాలుకదారు కార్యస్థానము తహసీలుకచ్చేరి జిల్లా న్యాయస్థానము పోలీసు తామీరాతు కార్యస్థానములను వీక్షించి సాయంత్రము నాలుగున్నర గంటలకు ఓరుగల్లు తిరిగి వెళ్లిరి.

మిర్యాలగూడెం

(స్వకీయ విలేఖరి)

డాక్టరు సా॥

౩౦ వ తేది.—డా॥ ఇనాయతు అలీఖా॰ సా॥ తబాదిలా అయినది. వీరు యిచ్చటికి వచ్చి కొద్ది కాల మే అయినను మంచి ప్రఖ్యాతి నార్జించినారు. ఇది వీరి సత్ప్రవర్తనకు నిదర్శనము. వీరికి క్లప్తములగు వీడు కోలు విందు జరుపబడెను.

వీర్లపాలెం రైతు సంఘము

పోలీసువారు ఈ సంఘ సభ్యుల పేర్లను రెంటో క్రమపడి తెలిసికొనుచున్నారంట. ఇందువల్ల యేమి ఆపద మూడునోయని కొందరు రైతులు భయపడుచున్నట్లు తెలియుచున్నది.

సూర్యాపేట

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

౨ వ తేది — ఎండలు తగ్గెను, చలి మిక్కుటముగ నున్నది. చెరువులలో నీరు బొత్తిగా లేదు. బావుల యాధారముగల పొలములయందే వేసవిపైరు పెట్టుదురు. జొన్న ఆముదముల పైర్లు బాగుగనే యున్నవి. కాని ధాన్యముల ధరలు మిక్కిలి తగ్గియుండుటచే రైతులకు చాల నష్టము గలుగుచున్నది.

ఆత్మహత్య

సమీపమునగల మునగాల పరగణాలోని నారాయణపురము గ్రామములో తోట రామలచ్చమ్మ యను నొక వైశ్య వృద్ధ వితంతువు కృహకల్లోలముచే తన యింటిలో ఒక బావియందు మరణించినట్లు తెలియుచున్నది.

యాకస్మిక మరణము

సూర్యాపేటయందు నొక పద్మశాలీయుడు జ్ఞానమార్గమునబడి సదా ఈశ్వర ధ్యానము చేయుచుండెను. మార్గశిర శు॥ ౫ రోజున సమీపమునగల కుడకుడ యను గ్రామమున స్నానముచేసి యీశ్వర ధ్యానము చేయుచు యాకస్మికముగా ప్రాణము విడచెను. ఇతని కళేబరమును భజనతో తీసుకవెళ్లి సమాధి చేసిరి. చుట్టుపట్ల గ్రామముల నుండి యనేకులు చూడవచ్చిరి.

గ్రంధాలయము

కార్యనిర్వాహకులకు గ్రంధాలయమున్నట్లు జ్ఞాపకి కూడా లేనట్లున్నది. పాఠకులు బొత్తిగా వచ్చుటలేదు. పరిస్థితి లెట్లు చక్కబడునో తెలియదు. క్లప్తముగ నున్నందుననే గ్రంధాలయము గతి విచారించవలసినది యయ్యెను.

ఇంటిలో దూరుటకై ప్రయత్నించుట

౨౬ తేది రాత్రి నొక మహమ్మదీయుడు, నొక సాహుకారు మకానములో పైకప్పుయొక్క గవాక్షము

నుంచి దూరుటకు ప్రయత్నించెను. అంతలో మకానములోని జనులు తెలుపు రావుగా చప్పుడు వినవచ్చుటచే లోనికి వెళ్లి చూచి తరువాత యాసంగతి చుట్టుప్రక్కల యిండ్లవారలను, పోలీసువారిని రావించి చూపించెను. అందరు కూడ వానిని చెప్పుదెబ్బ లంబరికిడిసిరి. పోలీసువారు పంచునామా చేసిరి.

ఖమ్మం రోడ్డు

ఖమ్మంమెట్టు రోడ్డుయొక్క చిన్నతరాముల మొదలు పెద్ద పంతెనల వరకు యున్నియు పూర్తియైనవి. ప్రయాణీకులకు తెలియుటకై రోడ్డు ప్రక్కలయందు గ్రామముల పేర్లుగల పలకల స్తంభములు రోడ్డుప్రక్కన పాతబడి యున్నవి. ఈ ప్రాంతములో తెనుగు మాట్లాడువారే యధికముగానుండ కేవలము ఉర్దు ఇంగ్లీషు భాషలలోనే వ్రాయుటకుగల కారణము తోచదు. బాటసారులకు వారికి తెలియుటలో లేక రోడ్డు యజమానులకు తెలియుటకో తోచదు. ఈ రోడ్డుపై అనుదినము వందలకొలది బండ్లు నడచుచుండును. వారికి తెనుగుతప్ప మరియొక భాష తెలియక పోవుటచే యా స్తంభములు పత్తులు అలసట తీర్చుకొనుటకు పాతబడినవని కొందరును, పశువులు మెడలు రాచుకొనుటకు పాతబడినవని కొందరును యనుకొందురు.

వరిపైరు

గతసం॥రం లో ఆది, తాలుకాలందు [illegible] ౫౦౦౦౦ ఎకరములు వరిపైరు సేద్యము చేయబడినది. గత సంవత్సరముకన్న ౧౦౧.౩౯ ఎకరములు హెచ్చు. ఈ వి లో ౧౦౧౩౦.౨ ఎకరములు మహారాష్ట్రములో ౮౦౩౮.౯ ఎకరములు తెలంగాణములోను ౫౦౭౦౦౦ ఎకరములు భాగ్యనగర ప్రాంతములోను సేద్యము చేయబడినవి. నానా పరిణామములముగ లేనందున, వివిధ జిల్లాలలో వివిధ రీతుల పైరు స్థితియుండెను.

అక్టోబరు నెలలో వర్షము కురియనందున ఇంకను నష్టము కలిగెను. నాందేడు మెదకు నల్లగొండ నిజామాబాదు అదిలాబాదు కరీంనగరు జిల్లాలలో పెటి పనులు లేనందున పైరు ఎండిపోయెను. నవంబరు నెల ప్రారంభమున వర్షము కురియుటచే చాల లాభము కలిగెను. ఏకో కొన్ని స్థలములలో నష్టము కలిగెను.

అది వరిపైరు కోతలు జరుగుచున్నవి. కాని పరిస్థితి విత్తుచున్నారు.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు — హైదరాబాదు, సికింద్రాబాదు

కర్రెంటు డిపాజిట్స్:—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీసిక్కాముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచు కొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ సిక్కాముల యందును ఉండును వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సంవత్సరమునకు నూటికి ౩ రూ. వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ్ పాకు డిపాజిట్స్.—

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలము వరకైనను నుంచుబడినవిగను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు:

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును.

స్టర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్. నేరుగా హైదరాబాదు నుండే బట్వాడా చేయబడును.

బంగారుకడ్డీలు: 10 తులముల లేక ౯ తులముల బరువు కలవియు చక్రవర్తిగారి ముద్రగలవి అమ్మబడును.

సేఫ్ డిపాజిట్: ముద్రవేసిన పంపిన సైకమును జమానతులను జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుపబడును.

ఆయుర్వేద ఔషధములు　　ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందును ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింపబడును

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు ఆర. కు. ఎ. డి. ఎం. గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

[illegible] కార్డు వ్రాయవలయును, ఔషధములకై అర్డరిచ్చువారు [illegible] ముందుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

౧౧౨ మార్కెటు రోడు హైదరాబాదు (దక్కన్.)

దక్కన్ హారాయిల్ (రిజిస్టరు)

ఇది దేశీయపరిశ్రమలలో ప్రథమ పేరెన్నికగన్న తిలసూనె, దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టర్లు, వైద్యులును, ఉమ్మరావులును, దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికెట్లనొసంగియున్నారు. బెంగుళూరు ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడినది. ఈ నూనెయొక్క జనదిగాభివృద్ధిగాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి ఇంకను చేయుచున్నారు కనుక మానూనె కొనువప్పుడు నకిలీ నూనెలకుండ జాగ్రత్త పడుటకు దక్కన్ హారాయిల్ సీసాలు, ఇరువురు స్త్రీలు సీతల వస్త్రములలో కూర్చుండియున్న పటముగల ట్రేడ్‌మార్కును, పరిశీలించవలయును. హాలుసుడొన్నుల సీసా ప్రతిచోట ఖచ్చితముగాక ౧౨ అణాలకు లభించును

మేనేజరు దక్కన్ హారాయిల్ కంపెనీ

పురానాహవేలీ వెనక హైదరాబాదు.

మా వద్ద హార్మోనియములు క్యాసులు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్గీకర్ గౌలిగూడెం పుత్లిబౌలి హైదరాబాదు

దాసబోధ

చిత్రపటాలంకృతము　　83 పుటలు

శ్రీ శివాజి చక్రవర్తిగారికు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్ముని దర్శించు రీతి, మోక్షము, మున్నగు సపూర్వాంశములు గలవు. రానడే, గాంధి, తిలకు మున్నగు మహాత్ములు పఠించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాకల్లు రు ౧—౦—౦ లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. వలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

ఈ ప్రాచీనగ్రంథ మింతవర కెన్నడును.

నెవ్వరును ప్రకటించలేదు.

వెలువడినది　　కొలదిప్రతులే.

కృష్ణార్జున సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు　　తిమ్మరుసుఅల్లుడును

౪ వందల సంవత్సరముల క్రిందటి కవియు

నగు

నాదెండ్ల గోపప్రధానిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు—　(౮౦)　వెల.　(౦-౪-౦)

శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠికవ్రాయబడినది

దొరకుస్థలము—గోలకొండ బుక్ డిపో

తూప్రుబజారు దక్షిణహైదరాబాదు

వ్యాపార మభివృద్ధిజెందుటకు

ప్రకటనలే ముఖ్యము

నేడే

గోలకొండ పత్రికలో

ప్రకటనలు వేయుంచి

లాభము పొందుడు.

మీకు సౌఖ్యము కావలెనా

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొను చున్నాడు నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను ఆట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుము వేనవేలు ప్రజలు కూడ సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒక సారి వాడిచూచినగాని మీకు బోధపడదు. ౩౦ మాత్రలుగలడబ్బి ౧ కి ౧—౦—౦ వివరములకు ఉచితముగా పంపబడు మాపుస్తకము చూడుడు

వలయువారు.——

ఆతంక నిగ్రహ ఫార్మసీ

౨౬ బ్రాడ్వే మద్రాసు,

ఏజంటు:—N. పద్మరాజు.

మొజాంజాహి మార్కెటు

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా	౮ ౦ ౦
,, అర్ధ సం॥ చందా ౧౦ రి ౦ కొలతందా రూ ౬ ౦ ౦	
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా	రూ ౪ ౧౦ ౦
భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా	౩ ౧౦ ౦
హిందూలా (గర్మశాస్త్రము)	రూ ౩ ౮ ౦
తనుగుడు పెండ్లి నవల	రూ ౧ ౮ ౦
ఆత్మకథ మహాత్మాగాంధి గారి జీవితము	౧ ౦ ౦
ఆంధ్ర భోషజ్యరత్నాకరము [illegible] కృతము	౧ ౩ ౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకము లన్నియు వి. పీ. గా తెప్పించుకొనువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరు ద్వారా పంపవలయును పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబు కొరకు వ్రాయునిచో [illegible] జవాబు వ్రాయబడదు,

నా. శారీరంతెదవన్న అండుకో

౨౨౨౮ బదీకొమ్ము, పెద్దగడియారము బజారు వద్దను

హైదరాబాదు (దక్కన్)

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జీ. ఆర్ మూర్తి రబ్బర్ స్టాంపు మేకరు

గౌలిగూడ

2 నా. గౌరీశంకరవర్మ రెసిడెన్సీబజారు

శ్రీధర్మయ్యాచార్యులుగారు. భువనగిరి జిల్లా నల్లగొండ

గోలకొండపత్రిక
తూపు బజారు హైదరాబాదు దక్కన్.
సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్థ ,,	౩-౧౨-౦
విడి పత్రిక	-- -౪

Printed Published by G. Ramakrisna Reddy at Glkonda Powear Press. Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy